తగా అడిగాడు సోమయ్య.

"ఆయాల దొర సీకాగ్గా ఎగిరివడ తండాడు. సెయ్యేరిగి కర్దేప్కువి అను వర్తిరివించి వత్తానే వి చోప్పే ద్నా గా యిల్లంతా గాలిచ్చేత్తా గళానుమీద గళాను యిస్కీ ఎక్కిచ్చేత్తండాడు. ఆతలికి కూలోల్లం సూట్టావికెల్లాం. ఎట్టాగినా. వొంచెల్లు ఆకాడ్నించి తప్పిచ్చెయ్య టానికి ఒప్పించాలా అవి."

"వంటిల్లు మార్చడవెందుకు. పీళ్లు గుడిదగ్గిరకి పోకుండా చెయ్యరేరా?" తెల్లబట్ట మవిషికి నందేహం వచ్చింది.

"బెమ్మాండవేటిగావి. కొండవాటం అట్టాగున్నాది. సిమ్మెంటూ, సున్నమూ యేపి కట్టిచ్చిన తూవు యిరగ్గొట్టనంటా వంతంపట్టి కూసున్నాడు దొర. మాయన్ని తెలివితక్కువ నమ్మకాలంటా కూక లేసిండు."

"తరవాతేవయిందో చెప్పు" తొందర పెట్టేడు సోమయ్య.

"ఏటవుద్ది. మైకవులో వున్నాడేమో. సూట్టావి కిల్లేదవి గపిరి పొమ్మనేసిండు. కూలోల్లం ఒగ్గనేదు. ఇసురుగా వచ్చి మీద వడిపోయిండు. నోవల బొల్లేరూ, వంటోడూ దొర యిడిసేసిన కొంత యిస్కీవుంటే, తాగేసిన్రు. దొర తాగటం అయిపోనాదవి ఆల్లబ్రెమ. ఆనాకా దొర కూకలేత్తే బొల్లేరు బెయంపడిపోనాడు. ఆడికి తెలవదంటా బొంకిండు. వంటోడూ అట్టానే ఐకాయించిండు. పొద్దు పొడిసే యేలకి దొర తాగి గలాను గాల్దేవరు మగాత్తావ్ప మాయవయిందంటా వోర్త గుప్పుమన్నాది."

"విజం బయటపడకుండా వుందా?" అన్నాడు తెల్లబట్ట మనిషి. ఏ విషయాన్నీ తర్కించకుండా నమ్మడం అతవి కలవా ల్లేదు.

"మాలాటోల్లు వలుగురి సెవులుకాడి కెట్టాగో వత్తాది. కూలోల్లందరికీ యెట్టా తెలుత్తాదీ? ఆ యెవివ లిద్దరూ అడల్తా వొఓకిపోతండారు గందా నోరిప్పుతారో యేవో."

"ఒకళ్ళకి తెలుస్తే అందరికీ తెలిసి వస్తే" అన్నాడు తెల్లబట్ట మనిషి.

"గుర్రాల్దొర మాత్తరం నమ్మేరేటి? మోసవయి పోనాదంటా కాన్నాల్లు సీద రిచ్చుకుపీవోరు. కదం మగెత్తాల నందట్లో యిదీ కమ్ముకుపోనాది" అన్నాడు మాంకూ.

"తక్కిన నాటకం కూడా బట్టరాడిందే నట" అన్నాడు చిన్నప్ప.

"మీ కిదంతా ఎలా తెలుసును?" అడిగాడు సోమయ్య.

"విన్నాను" అన్నాడు చిన్నప్ప.

తను విన్నది చెప్పాడు.

గాళిదేవరు మహిమవల్ల విస్కీగ్లాసు మాయమయిందని మేంగిల్స్ నమ్మవి మాట విజమే. ఇది జరిగిన మర్నాడే

